దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

ఇ-టెండరు కోరుతూ ప్రకటన
(http://ireps.gov.in ద్వారా)

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎల్క్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

01 **NIT No: C/E.29/TRD/ SC/ 29/ 2024-2025, పని పేరు:** టెండరు నం. C/E.29/TRD/ SC/ 29/ 2024-2025, తేది: 22-08-2024. JMKT: BPQ-KZJ సెక్షన్ (కి.మీ. 353/702)పై OPL & HSP స్టేషన్ మధ్య ఫోర్ లేన్ ROB ప్రతిపాదిత నిర్మాణంకు సంబంధించి TRD మోడిఫికేషన్స్. **ప్రకటిత వ్యయం: రూ. 67,72,241.72, పూర్తి చేయు కాలం:** 3 నెలలు, **ముగింపు తేది:** 20-09-2024న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్సైట్ http:// ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర &బయానాను ఆన్లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్లైన్పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజినల్ ఎల్క్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన
(http://ireps.gov.in ద్వారా)

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎల్క్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

01 **NIT No: C/E.29/TRD/ SC/ 26/ 2024-2025, పని పేరు:** టెండరు నం. C/E.29/TRD/ SC/ 26/ 2024-2025, తేది: 21-08-2024. SC డివిజన్: SC డివిజన్ 4G LTE R డెవలప్మెంట్కు సంబంధించి 25kv ATs ఏర్పాటుకు సంబంధించి TRD ఏర్పాట్లు. **అంచనా వ్యయం: రూ. 13,68,56,784.74, పూర్తి చేయు కాలం:** 180 రోజులు, **ముగింపు తేది:** 17-09-2024న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్సైట్ http:// ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర &బయానాను ఆన్లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్లైన్పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు..

సీనియర్ డివిజినల్ ఎల్క్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్
A1092

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్లోడింగ్ కోసం వెబ్సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

క్యాంటీన్‌ను సిద్ధం చేయాలి

వరంగల్, ఆగస్టు 23 : కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న మహిళాశక్తి క్యాంటీన్‌ను త్వరగా సిద్ధం చేయాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె క్యాంటీన్ పనులను పరిశీలించారు. మెప్మా టౌన్ ప్రాజెక్టు అధికారి కోలా రాజేశ్ కుమార్, డీఈ రవికిరణ్, ఏఈ రాగి శ్రీకాంత్, టీఎంసీ రమేవ్, సీవో రజిత, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ పాల్గొన్నారు.

సఖీ కేంద్రానికి మహిళ అప్పగింత

నర్సంపేట, ఆగస్టు 23: పట్టణంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మహిళను అంగన్‌వాడీ టీచర్లు, పోలీసులు పట్టుకుని సఖీ కేంద్రంలో అప్పగించారు. అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ రమ ఆధ్వర్యంలో పోలీసుల సహకారతో పట్టుకొని శుక్రవారం వరంగల్‌లోని సఖీ కేంద్రానికి తరలించారు. సఖీ కేంద్రంలో అడ్మిన్ శ్రీలత మహిళ ఆచూకీ తెలుసుకున్నారు. సిద్దబోయిన కృష్ణవేణి ఎలియాస్ పెంటక్కగా గుర్తించారు. ఆమె భర్త అశోక్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఆమెను భర్తకు అప్పగించారు.

అంతరిక్ష సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 23: అంతరిక్ష సైన్స్‌పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని హెచ్ఎం ఎ.రామస్వామి అన్నారు. జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం నేషనల్ స్పేస్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశం అంతరిక్ష రంగంలో సాధించిన విజయలపై ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించారు. అనంతరం అంతరిక్ష రంగంపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పిల్లలు తయారు చేసిన ఎగ్జిబిట్లను ప్రదర్శించి అభినందించారు.

నగరంలో ఇద్దరి అదృశ్యం

ఖిలావరంగల్, ఆగస్టు 23: నగరంలో ఇద్దరు అదృశ్యమైనట్లు మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య తెలిపారు. ఎన్ఎన్‌నగర్‌కు చెందిన ఎం శ్రీనివాస్(20) నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 22న ఉదయం కళాశాలకు వెళ్లి తిరిగి రాలేదు. అలాగే, కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన పరదేశి హర్షణ(20) డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఈ నెల 14న కళాశాలకు వెళ్లి తిరిగి రాలేదు. వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

అంగన్‌వాడీల తనిఖీ

కరీమాబాద్, ఆగస్టు 23 : నగరంలోని 41వ డివిజన్‌లో పలు అంగన్‌వాడీ సెంటర్లను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి శుక్రవారం తనిఖీ చేశారు. సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

- పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి
- జడ్పీ సీఈవో రాంరెడ్డి
- గ్రామాల్లో ప్రై డే-డ్రై డే కార్యక్రమం పరిశీలన

పర్వతగిరి: నారాయణపురంలో పర్యటిస్తున్న రాంరెడ్డి

చెన్నారావుపేట: వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు

పర్వతగిరి/దుగ్గొండి, ఆగస్టు 23: సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ సీఈవో రాంరెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన నారాయణపురం గ్రామాన్ని సందర్శించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రై డే -డ్రై డే నిర్వహణను పరిశీలించి ప్రజలకు తగిన సూచనలు చేశారు. పాత కూలర్లు, వాడి పడేసిన కొబ్బరి చిప్పలు, పాత ప్లాస్టిక్ డ్రమ్ములు, కుండలు, పాత టైర్లు, నీటి నిల్వలు కలిగిన పాత సామన్ల నుంచి నీటిని పారబోసి డ్రైగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలు వ్యాప్తిచెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.శంకర్‌నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ హారతి, జీపీ ప్రత్యేకాధికారి డాక్టర్ రమాదేవి, పీడీఎంవో రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే, దుగ్గొండి మండలంలోని నాచినపల్లిలో డ్రై డే ప్రైడే కార్యక్రమాన్ని రాంరెడ్డి పరిశీలించారు. అనంతరం చేనేత కార్మికులతో మాట్లాడి, ఉత్పత్తులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లెక్కల అరుందతి, ఎంపీవో మోడెం శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

గీసుగొండ/చెన్నారావుపేట/నెక్కొండ: వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని చెన్నారావుపేట వైద్యాధికారి పి.సుజాత సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం చెన్నారావుపేట మండలంలోని కోనాపురంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశ్ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 213 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అలాగే, 11 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. నిరపయోగంగా ఉన్న డ్రమ్ములు, పనికిరాని వస్తువులను ఖాళీ చేయించారు. దోమల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నర్సంపేట వైద్య కళాశాల వైద్య నిపుణులు రాజునాయక్, అఫ్రిన్, అర్చన, రాజన్న, అక్షిత, మట్ట సింధూరరెడ్డి, భరత్‌రెడ్డి, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో శ్రీవాణి, వైద్యాధికారి సరోజ, ఎంపీవో శ్రీధర్‌రాజు, ఎడ్ల నారాయణరెడ్డి, నర్సింహారావు, తిరుమలేష్ పాల్గొన్నారు. నెక్కొండ మండలం గుండ్రపల్లిలో జిల్లా ఆయుష్ విభాగం ఇన్‌చార్జి డాక్టర్ మైదం రాజు ఆధ్వర్యంలో వృద్ధులకు శిబిరం నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ అనిత, ఆయుష్ డీపీఎం రాజు, కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు. గీసుగొండ మండలంలోని మనుగొండలో జ్వర సర్వేలు చేశారు. వైద్యాధికారులు, సిబ్బంది గ్రామాల్లో ఇంటింటా జ్వర సర్వేలు చేయాలని జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి సూచించారు. ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో ప్రభాకర్, ఏపీవో చంద్రకాంత్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

అర్చకుడికి స్వర్ణ కంకణ మహానంది అవార్డు

వెంకటేశ్వర్లు

కాశీబుగ్గ, ఆగస్టు 23: వరంగల్14వ డివిజన్ బాలాజీనగర్‌లోని కైలాస ఈశ్వర ప్రభక్త ఆంజనేయస్వామి ఆలయం ప్రధాన అర్చకుడు తాళ్లూరి వెంకటేశ్వర్లుకు స్వర్ణ కంకణ, మహానంది అవార్డులు వచ్చా యి. సంస్కృతీ సాహితీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అవార్డులను ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలకు చెందిన అర్చకుల్లో జ్యోతిష్య విభాగంలో స్వయంకృషితో ఎదిగి జ్యోతిష్య, వాస్తు రంగాల్లో ఎంతో ప్రజ్ఞ సంపాదించిన వారి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు అందజేయనున్నారు.

ఒకరి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్

ఖిలావరంగల్, ఆగస్టు 23: రైలు-ప్లాట్‌ఫాం మధ్యలో పడిపోతున్న ప్రయాణికుడిని కానిస్టేబుల్ కాపాడిన ఘటన వరంగల్ రైల్వేస్టేషన్‌లోని మొదటి నంబర్ ప్లాట్‌ఫాంపై గురువారం అర్ధరాత్రి జరిగింది. ప్రయాణికుల కథనం ప్రకారం.. శ్రీకాకులం జిల్లాకు చెందిన అన్నం నాయుడు(35) వరంగల్ నుంచి తన స్వగ్రామం వెళ్లేందుకు వరంగల్ రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. అనంతరం మహబూబ్‌నగర్-విశాఖపట్టణం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కుతున్న క్రమంలో రైలు-ప్లాట్‌ఫాంకు మధ్య పడబోతుండడంతో డ్యూటీలో ఉన్న ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ ఐ మోహన్ గమనించి పరిగెత్తి అతడిని కాపాడాడు. అనంతరం ఆర్పీఎఫ్ స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి మరో రైలు ద్వారా గమ్యస్థానానికి చేర్చారు. సాహసం చేసిన కానిస్టేబుల్ మోహన్‌ను ఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు అభినందించారు.

ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

వర్ధన్నపేట, ఆగస్టు 23: విద్యార్థులు ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విద్యార్థుల గైడెన్స్, కౌన్సిలర్ భిక్షపతి సూచించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు.

'కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి'

వరంగల్, ఆగస్టు 23: హార్టికల్చర్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. నాయకులు బాబు, జన్ను ప్రకాశ్ పాల్గొన్నారు.

కొండా మురళిని కలిసిన పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు

కరీమాబాద్, ఆగస్టు 23 : మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును మాజీ కార్పొరేటర్, మాజీ కోఆప్షన్ సభ్యురాలు బత్తిని వసుంధర, యువ నాయకుడు అఖిల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉర్సు హరిజనవాడలోని పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆలయ నిర్మాణానికి తమవంతు సహకారాలు అందజేస్తానని తొలుతగా రూ.11116 అందజేశారు. పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శంకరమఠంలో లక్ష కుంకుమార్చన

లలిత సహస్రనామ పారాయణం చేస్తున్న మహిళలు

పోచమ్మమైదాన్, ఆగస్టు 23 : వరంగల్ శ్రీనివాస కాలనీలోని శ్రీ శృంగేరి శంకరమఠంలో శారద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాస మూడో శుక్రవారం సందర్భంగా సుమంగలీతో లలిత సహస్రనామ పారాయణం, లక్ష కుంకుమార్చన చేశారు. పూజా సామగ్రిని సోమనాథ్-లలితాంబిక దంపతులు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు సంగమేశ్వర జోషీ పాల్గొన్నారు.

పోచమ్మ బోనాలు..

పోచమ్మమైదాన్, ఆగస్టు 23 : వరంగల్ పోచమ్మమైదాన్‌లోని పోచమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులు భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆల య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అధికారుల బాధ్యతల స్వీకరణ

కాశీబుగ్గ/నర్సంపేట/ఖిలావరంగల్, ఆగస్టు 23: జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా కె.అనురాధ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఉషాదయాళ్ ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి అనురాధ బదిలీపై వరంగల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగులు అనురాధకు శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేట మున్సిపల్ అదనపు కమిషనర్‌గా జోనా బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ ఆర్టీఏ కార్యాలయంలో ఎంవీఐగా పని చేస్తున్న జయపాల్‌రెడ్డికి మహబూబాబాద్ డీటీవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

పాత సెల్‌ఫోన్ల విక్రయంపై జాగ్రత్తగా ఉండాలి

నర్సంపేట, ఆగస్టు 23: పాత సెల్‌ఫోన్లు అమ్మే ముందు వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నర్సంపేట పోలీసులు సూచిస్తున్నారు. డాటా బ్యాకప్ చేసి, ఫ్యాక్టరీ రీసెట్ ఆప్షన్ ద్వారా తొలగించాలని కోరారు. వినియోగదారులు పాత సెల్‌ఫోన్లను విక్రయించడమో, ఆరుబయట పడేయడమో చేస్తున్నారని, అలా చేయడం వల్ల బ్యాకప్‌లో వినియోగదారుల సమాచారం ఇతరులకు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. అన్ని ఖాతాల్లో నుంచి ఫోన్‌లోని డీరిజిస్టర్ చేయాలన్నారు. దీని కోసం సెట్టింగ్స్‌లో యూజర్ అండ్ అకౌంట్స్ ఆప్షన్‌లోకి వెళ్లి రిమూవ్ అకౌంట్ బటన్ క్లిక్ చేయాలని కోరారు. కొనుగోలుదారు నుంచి అడ్రస్ ప్రూఫ్, ఫొటోతోపాటు ఫోన్ విక్రయించినట్లు సంతకం తీసుకోవాలని సూచించారు.

నర్సంపేటలో వర్షం

నర్సంపేట, ఆగస్టు 23: నర్సంపేటలో భారీ వర్షం కురిసింది. నాట్లేసిన రైతులు వర్షాల కోసం అల్లాడుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం కురిసిన వర్షం పంటలకు జీవం పోసినట్లయింది. అలాగే, నర్సంపేటలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వరదనీరు రోడ్లపై నిలిచింది. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

గీసుగొండ, ఆగస్టు 23 : విద్యార్థులు మత్తు పదార్థాలకు, చెడు ఆవాట్లకు దూరంగా ఉండాలని మానసిక వైద్యనిపుణుడు భరత్‌కుమార్ తెలిపారు. గీసుగొండ జూనియర్ కాళాశాలలో ఏర్పాటు చేసిన ఆవగాహన సదస్సులో మాట్లాడుతూ విద్యార్థులు చదవుపై మాత్రమే దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్‌రావు, లెక్చరర్లు ప్రసాద్, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

రైలు పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం

సంగెం, ఆగస్టు 23: చింతలపల్లి రైల్వేస్టేషన్ సమీపంలోని కేఎం నం. 389/8-10 సమీపంలో గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు ఎస్ఆర్‌పీ ఎంవై మొయినుద్దీన్ తెలిపారు. గురువారం అర్ధరాత్రి సమయంలో 30 నుంచి 35 ఏళ్ల మధ వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతి చెంది ఉంటాడని అంచనా వేస్తున్నట్లు వివరించారు. వివరాలకు 9866167291, 8712685858 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

'నిందితులను కఠినంగా శిక్షించాలి'

కాశీబుగ్గ, ఆగస్టు 23: కోల్‌కతాలో పీజీ వైద్య విద్యార్థినిని హత్య చేసి నిందితులను వెంటనే కఠినంగా శిక్షంచాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం పైడిపల్లిలోని వ్యవసాయ కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.

'విద్యార్థుల స్థాయికి తగ్గట్టు బోధించాలి'

నెక్కొండ, ఆగస్టు 23: విద్యార్థుల అభ్యసన స్థాయికి తగ్గట్టు ఉపాధ్యాయులు బోధించాలని నెక్కొండ నోడల్ అధికారి రవికుమార్ అన్నారు. చిన్నకోర్పోలు ప్రాథమిక పాఠశాల, సూరిపల్లి పీఎస్‌ను రవికుమార్ శుక్రవారం ఆయన సందర్శించారు.

విష జ్వరంతో చిన్నారి మృతి

నిత్యశ్రీ (ఫైల్)

గీసుగొండ, ఆగస్టు 23: విష జ్వరంతో చిన్నారి మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని విశ్వనాథపురంలో శుక్రవారం జరిగింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దూల మహేందర్-శ్రీలత దంపతుల కుమార్తె నిత్యశ్రీ (9) వరంగల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నది. 20న నిత్యశ్రీకి జ్వరం రావడంతో తల్లిదండ్రులు స్థానిక వైద్యుడిని సంప్రదించి సిరప్ వాడటంతో తగ్గింది. గురువారం చిన్నారికి వాంతులు, విరేచనాలు కావడంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స అందిస్తుండగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి చనిపోయినట్టు తల్లిదండ్రులు తెలిపారు.

వనపర్తి జిల్లాలో దాహం.. దాహం

- నిలిచిన మిషన్ భగీరథ సరఫరా
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

జగత్‌పల్లి సమీపంలో ఎయిర్‌వాల్వ్ గుంతలోంచి నీటిని తొలగిస్తున్న దృశ్యం

వనపర్తి, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ) : వనపర్తి జిల్లాలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. ఐదు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తాగునీటి కోసం తంటాలు పడుతున్నారు. భగీరథ పైపులైన్‌కు అదనంగా పెద్దమందడి మండలం బుగ్గపల్లితండా వద్ద ప్రత్యేక ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. ఈ పథకంలోనే దాదాపు 57 కిలోమీటర్ల ప్రత్యేక లైన్‌కు ఆరుచోట్ల వాల్వ్‌లు ఏర్పాటు చేయలేదు. వేసవిలో చేయాలనుకున్నా నీటిఎద్దడి ఏర్పడుతుందన్న కారణంతో అప్పట్లో అధికారులు విరమించుకున్నారు. ప్రస్తుతం ఈ పనులు చేపట్టడంతో జిల్లాలోని సగభాగానికిపైగా పట్టణాలు, గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీనికితోడు రాజపేట సమీపంలో భగీరథ పైపులైన్ పగలడంతో నీటి సమస్య మరింత తీవ్రమైంది. కొన్ని ప్రాంతాల్లో అధికారులు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నా ప్రజలకు సరిపోవడం లేదు. స్థానికంగా అందుబాటులో ఉన్న వ్యవసాయ బోరుమోటర్లను ఆశ్రయిస్తున్నారు. భగీరథ పథకంలో పలు పోస్టులు ఖాళీలు ఉండటంతో పర్యవేక్షణ కొరవడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిషన్ భగీరథ ఈఈ మేహూరెడ్డి మాట్లాడుతూ పైపులైన్లను అనుసరించి కొన్ని వాల్వ్‌లు ఏర్పాటు చేయడం కోసం నీటి సరఫరాను నిలిపివేసినట్టు తెలిపారు. రెండు రోజుల్లో పూర్తి చేయాలనుకున్నా వర్షాల కారణంగా ఆటంకం ఏర్పడిందని పేర్కొన్నారు.

అన్నలు నా బిడ్డ జీవితాన్ని నాశనం చేశారు

- ఏడేండ్లు సేవ చేయించుకొని హతమార్చారు
- భోరున విలపిస్తున్న రాధ తల్లిదండ్రులు

ఇంటిముందు విలపిస్తున్న రాధ తల్లిదండ్రులు పోచమ్మ, బాలయ్య

కాప్రా, ఆగస్టు 23: 'అమ్మా, నాకు ఉద్యోగం దొరకబోతోంది, త్వరలోనే మన కష్టాలు తీరుతాయి' అందరూ జాగ్రత్తగా ఉండండి అంటూ ఇంటి నుంచి వెళ్లిన పల్లెపాటి రాధ అటు నుంచి అటే అదృశ్యమై పోయిందనీ, ఏడేండ్ల తర్వాత విగతజీవిగా తిరిగి వచ్చిందని మావోయిస్టు రాధ అలియాస్ నీల్సో తల్లిదండ్రులు పల్లెపాటి పోచమ్మ, పల్లెపాటి బాలయ్య భోరున విలపిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పల్లెపాటి బాలయ్య జీవనోపాధి కోసం కుటుంబంతో 35 ఏండ్ల క్రితం కాప్రాలోని ఇందిరానగర్‌కు వచ్చాడు. ఆయనకు భార్య, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె రాధ అలియాస్ నీల్సో డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (డీఎంఎల్‌టీ)కోర్సు పూర్తి చేసింది. మహిళలను చైతన్యం చేసేందుకు, వరకట్న దురాచారాలను, మద్యం వంటి చెడు అలవాట్లనుంచి కుటుంబాలను దూరం చేసేందుకు ఆమె స్వచ్ఛంద సంస్థలో చేరింది. చక్కటి గొంతు, తెలివితేటలు, సమాజాన్ని చైతన్య పరిచాలనే దృక్పథం నచ్చి ఆమెను స్వచ్ఛంద సంస్థ వారు చేర్చుకున్నారు. ఆ సంస్థవారే తమ బిడ్డను ఉద్యమం బాట పట్టిస్తారని ఊహించలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. 2017లో 17 ఏండ్ల వయస్సులో రాధ తమను విడిచి వెళ్లిందని, ఎంత వెతికినా దొరకలేదని చెప్పారు. ఆమె మావోయిస్టుల దళంలో చేరినట్టు మూడేండ్ల క్రితం తెలిసిందని అన్నారు. ఈ నెల 19న ఆమె మృతి చెందిందని, భద్రాచలం వద్ద మృతదేహం ఉన్నట్టు సమాచారం వచ్చిందని తెలిపారు. రాధను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులే చంపారని చెప్పారు. ఆమె ఉద్యమానికి ద్రోహం తలపెట్టే వ్యక్తి అయితే ఏడేండ్లు ఎలా పనిచేస్తుందని ప్రశ్నించారు. దళితురాలు అయినందునే కోవర్టు ఆరోపణతో హతమార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంతోమంది ఎన్నో ఏండ్లు నక్సల్స్‌గా పనిచేసి ఏదో ఒక దశలో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారని, తన బిడ్డకు మాత్రం ఆ అవకాశం లేకుండా చేశారని విలపించారు. 'ఏడేండ్లు సేవ చేయించుకున్నారు, నా బిడ్డను ఎలా చంపాలనిపించిందయ్యా మీకు' అని తల్లి పోచమ్మ గొల్లుమంది. పేదరికంలో ఉన్న తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.

'తల్లి స్వార్జిత ఆస్తిపై పిల్లలకు హక్కులు ఉండవు'

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): తల్లి స్వార్జిత ఆస్తిపై పిల్లలకు హక్కులు ఉండవని, స్వార్జిత ఆస్తిని తనకు ఇష్టం వచ్చిన వాళ్లకు ఇచ్చే అధికారం తల్లికి ఉంటుందని హైకోర్టు కీలక తీర్పు చెప్పింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో సుశీల్ అగర్వాల్ అనే మహిళకు భర్త నుంచి సంక్రమించిన ఇంటిని ముగ్గురు కుమారులకు సమానంగా పంచకుండా పెద్దకుమారుడి పేరుతో గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ చేయడాన్ని సివిల్ కోర్టు సమర్థించింది. దీన్ని సవాల్ చేస్తూ భజరంగ్‌లాల్ అగర్వాల్ అనే వ్యక్తి హైకోర్టులో దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని ధర్మాసనం కొట్టివేసింది. ఆ ఆస్తిని ఉమ్మడి కుటుంబ ఆస్తిగా ప్రకటించాలన్న వాదన చట్ట వ్యతిరేకమని తేల్చింది. ఆ ఆస్తి యజమానిగా